
# కౌర్యం-కౌశల్యం

కాకాని చక్రపాణి



# కథ

''నేను రాలేను. నీకు తెల్సుగా నా కంపల్షన్స్'' అని నవ్వాడు శివరాం. నేను ఒంటరిగానే బయలుదేరాను. ఆ సంఘటన జరిగి పదేళ్లయిందనుకుంటాను. మేమిద్దరమూ కలసి చదువుకొని ఏళ్లయినా మా స్నేహం చచ్చిపోలేదు. నేనే తీరికున్నప్పుడల్లా శివరాంకి ఫోన్ చేసేవాడిని. జడ్చర్లలో ఓ ప్రభుత్వ పాఠశాలలో నేను హెడ్‌మాస్టరుగా పనిచేస్తున్నాను. పెళ్లీడుకొచ్చిన కూతురుంది. పిల్లకేదో సంబంధముందంటే నిజామాబాదు వచ్చాను. నిజామాబాదు వచ్చి వాడింట్లో దిగకపోతే వాడూరుకోడు. ఆ రోజుల్లో వాడు ఓ ఇంట్లో అద్దెకుండేవాడు. సంసారం హైదరాబాదు. పిల్లల చదువులవడం వల్ల ఇంకా ఫ్యామిలీని నిజామాబాద్‌కు షిఫ్ట్ చేయలేదు.



మకాం మాత్రమే వాడింట్లో. వాడు మిగతా సాయం ఏదీ చేయడు. జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో జడ్జి, న్యాయమూర్తులు సోషియలైజింగ్‌లంటే ఇష్టపడరు. ఏ పరిచయాలు ఏమి డిమాండ్ చేస్తా యనో అని వాళ్ల భయం. కనుక, నేను శివరాం సాయం లేకుండానే సదరు సంబంధం విషయంలో పిల్లవాడి తండ్రిని కలిసాను. ఆయన మంచి మనిషి. పిల్లను చూసుకోవడానికి రావల్సిందని ఆహ్వానించాను.

''మీరిప్పుడొస్తానంటే, ఇప్పుడొచ్చి మిమ్మల్ని తీసుకెళతాను'' అని చెప్పాను. ఆడపిల్ల తండ్రిని కదా!

ఆయన నవ్వి, ''అలాంటి అవసరం లేదు. మేమే వస్తాం. వచ్చే ముందు మీకు ఫోన్ చేస్తాను'' అని అన్నారాయన. తిరిగి వస్తుంటే ఆయనడిగారు ''ఎక్కడ దిగారు?'' అని.

చెప్పాను.

''ఆయనా! ఏమనుకోకండి. మహా గట్టి మనిషి. నిందితులు మళ్లీ అలాంటి చర్యలకు పాల్పడకుండా శిక్ష వెయ్యడంలో కర్కోటకులని పేరు తెచ్చు కున్నారు ఆయన'' అన్నారు నవ్వుతూ.

నేను నవ్వాను. ఆయన సహృదయత నన్నెంతో ఆకట్టుకుంది. ఆ మాట నేను శివరాంతో అనలేదు. నొచ్చుకుంటాడేమోననుకున్నాను. పనయిపో యింది కనుక వెళ్లిపోతానని అంటే, శివరాం నన్ను వెళ్లనివ్వలేదు. ''రేపు శనివారం. కోర్టయ్యాక నేనూ హైదరాబాద్ వస్తాను. ఇద్దరం కలిసి రేపు సాయం త్రం హైదరాబాద్ వెళదాం. రాత్రికి మా ఇంట్లో వుందువు గాని. ఆదివారం పొద్దున్నే బయల్దేరి జడ్చర్ల వెళుదువు గాని'' అన్నాడు శివరాం.

వాడలా అన్నాడంటే అది కోర్టు వారంటే. కాదంటే శివరాంకి కోపం కూడా వస్తుంది. మార్చి నెల, అప్పటికే ఎండలు ముదురుతున్నాయి. సాయంత్రం వేళ అలా వ్యాహ్యాళికి బయలుదేరాం ఇద్దరమూ. ''ఇదివరకు లేని అధికార స్వరం వినిపిస్తోందిరా నీ మాటల్లో'' అన్నాను.

''మరేం చేయను! దుర్మార్గుల్ని, దొంగల్ని, రేపిస్టులని చూసిన కళ్లకు సమాజం అంతా కుళ్లిపోయినట్లు కనిపిస్తోంది. ఆ భావనే నీకు అధికార స్వరంలా విన్పిస్తున్నట్లుంది. మళ్లీ మరొకడు ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడకుండా డిటరెంట్ పనిష్మెంట్ వుండాలి. అప్పుడు మాత్రమే మనం ఈ దుర్మార్గులను కొంత మేరకైనా నిరోధించగలం'' అన్నాడు శివరాం.

వాడన్న మాటలను మననం చేసుకుంటూ, ''అలా కాదు, న్యాయం మానవ పక్షపాతిగా వుండాలి. లా విత్ ఏ హ్యూమన్ ఫేస్. చట్టం మానవ ముఖాన్ని సంతరించుకోవాలి'' అన్నాను.

''వెరీ బాడ్ ట్రాన్స్‌లేషన్! దట్స్ వాట్ దే కాల్ క్రియేటివ్ ట్రీజన్-సృజనాత్మక ద్రోహం! చట్టం మానవతాస్ఫూర్తిని సంతరించుకోవాలి అను బాగుంటుంది.''

''సర్లే, నేనసలే హెడ్‌మాష్టర్ని! నన్ను, కరెక్ట్ చెయ్యాలని చూడకు. శిక్షకు పర్యవసానం-మళ్లీ ఆ పని చేయకుండా భయం కల్పించడం కాదు. చట్టానికి మనిషిని మార్చగలిగే ఉదారత్వం కూడా వుండాలి. నువ్వు ఓ హెన్రీ రాసిన 'జిమ్మీ వాలంటయిన్' కథ చదివావా?''

''ఏమో గుర్తు లేదు. ఏదీ, ఈ జడ్జి పదవి స్వీకరించాక నాకు కేసులు, ముద్దాయిలు, సాక్షులు, తీర్పులతోనే సరిపోతుంది. సాహిత్య వాసన కూడా పడడం లేదు'' అన్నాడు శివరాం.

కొన్నాళ్లు లాయరుగా ప్రయివేట్ ప్రాక్టీసు చేశాడు. కొద్దికాలం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉద్యోగం. ఆ తర్వాత సెషన్సు కోర్టు జడ్జి అయ్యాడు. ప్రస్తుతం నిజామాబాదు ఫాస్టుట్రాక్ కోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నాడు.

''ఆ కథలో జిమ్మీ ఓ గజదొంగ. అతను జైలు బయట ఉన్నాడంటే ఆ ప్రాంతంలో బ్యాంకు సేఫ్‌లేవీ భద్రంగా వుండవు. ప్రణాళిక ప్రకారం పోలీసుల కళ్లు గప్పి, ఆనవాళ్లు కూడా మిగల కుండా బ్యాంకులను దోచుకోవడంలో ఆరితేరిన వాడతను. పోలీసులకు చిక్కి శిక్ష అనుభవించాక కూడా అతని ప్రవర్తనలో మార్పు లేదు. చివరిసారి జైలు నుంచి విడుదలై బయటకొచ్చాక, ఎన్నో పట్టణాల్లో దోచుకుంటూ, ఎల్మోర్ పట్టణానికి వెళతాడు జిమ్మీ. అక్కడి బ్యాంకును దోచుకోవడమే అతని లక్ష్యం! కానీ, ప్రమాదంలో పడిపోయాడు. అంటే ఓ అమ్మాయి ప్రేమలో పడిపోయాడు పాపం!'' అని ఓ క్షణమాగి, ''పాపం, నీ నజభజ జజర' ఎలావుందో అన్నాను.

మేం కాలేజీలో చదివే రోజుల్లో శివరాం ప్రేమలో పడిన అమ్మాయి ఆమె. ఆమె పేరు చంపాకలీ. ఉత్తర భారతం వాళ్లనుకుంటాను. ఎప్పుడో వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో సెటిలయ్యారు. వాళ్ల నాయన ఏదో వ్యాపారం చేసేవాడు. ఆ రోజుల్లో ఆయన వ్యాపారం బాగా సాగుతున్నట్లనిపించలా మాకు. మేం వుంటున్న వీధిలో వుండేవాళ్లు. శివరాంది ఏకపక్ష ప్రేమ. వన్‌వే ట్రాఫిక్. తన ప్రేమను వ్యక్తపరిచే ధైర్యం లేదు అతడికి అని నేను చాలా రోజులు అనుకున్నాను. కానీ అసాధ్యుడే వాడు. వాళ్ల ప్రేమను గురించి నాకూ స్పష్టంగా తెలియదు. శివరాం, నేనూ అప్పుడు గుంటూరు హిందూ కాలేజీలో బియస్సీ చదువుతుండేవాళ్లం. శివరాం వాళ్ల ఇల్లు బ్రాడీపేట నాలుగో లైను, పన్నెండో అడ్డరోడ్డులో వుండేది. శివరాం నాకు స్నేహితుడు, సహాధ్యాయి కావడం వల్ల నేను వాళ్ల ఇంట్లో ఓ గదిలో అద్దెకుండేవాడిని. అప్పుడు చంపాకలీ వాళ్ల కుటుంబం ఓంకార క్షేత్రం దగ్గర మూడో లైన్లో వుండేది. ఆమె అప్పుడు బండ్లమూడి హనుమాయమ్మ హైస్కూలులో ఎస్ఎస్‌సి చదువుతుండేది.

వాళ్లెక్కడ కలుసుకున్నారో, వాళ్ల ప్రేమ ఎలా మొదలయ్యిందో నాకు స్పష్టంగా తెలియదు. ఓ రోజు వాడు కాలేజీకి రాలేదు. పొద్దున్నే ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. సాయంత్రం బ్రాడీపేట సెంటరులో శివరాం, చంపాకలీ అమరావతి బస్సు దిగుతుంటే చూసిన నాకు వాళ్ల ప్రేమ విషయం నిర్ధారణ అయింది. అడిగాను. వాడు అవునని కానీ, కాదని కానీ చెప్పలేదు. ఆ రోజు కాలేజీకి వెళుతున్నాం. బ్రాడీపేట, అరండల్ పేట మధ్యగా, రైలు పట్టాల మీద కట్టిన బ్రిడ్జి మీద నుంచి 1959లో కాబోలు దాన్ని కొత్తగా కట్టారు.

''ప్రేమించిన వెధవ్వి చెప్పటానికేం. మాయ రోగం'' అన్నాను నేను వాడితో.


''పెద్దగా అనకు. అసలు మాది ప్రేమో కాదో నాకు తెలియడం లేదు.'' అన్నాడు వాడు.

''తెలీకుండానే అమరావతి వెళ్లి వచ్చావా?''

వాడు జవాబు చెప్పలేదు.

ఆ 'చంపాకలీ'కి అతను పెట్టుకున్న పేరు

## డాన్సా? నేనా?



**1970లో** 'హమ్ కిసీసే కమ్ నహీ' అన్న సినిమా గుర్తుండే వుంటుంది. అందులో ''బచ్‌నా యే హసీనో... లో మై ఆగయా...'' అన్న పాట నేటికీ చాలా మంది నోళ్లలో నానుతూనే ఉంటుంది. ఈ పాటకు అలనాటి అందాల నటుడు రిషి కపూర్ నర్తించాడు. ఇప్పుడు ఆ పాట పల్లవినే టైటిల్‌గా తీసుకుని రిషి కపూర్ కొడుకు రన్ బీర్ కపూర్ హీరోగా 'బచ్‌నా యే హసీనో' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంతే కాదు, ఈ చిత్రంలో ఆ పాత పాటను మళ్లీ రీమిక్స్ చేసి ఉపయోగించుకుంటున్నారు. ఈ పాట రషెస్ చూసిన వాళ్ళందరూ రన్ బీర్ తండ్రితో సమానంగా డాన్స్ చేసాడని పొగుడుతున్నారు. అయితే రన్ బీర్ మాత్రం ఒప్పుకోవడం లేదు. ''నాకస్సలు డాన్సు రాదు. సెట్‌లో అందరి ముందూ కుప్పిగంతులేయాలంటే సిగ్గుగా, నెర్వస్‌గా ఉంటుంది. మీరు తెరపై చూసిందంతా నిజం కాదు. తెరవెనుక దర్శకుడు, నృత్య దర్శకుడు, కెమెరామన్ అందరూ కలిసి కష్టపడితే ఆ మాత్రం అందంగా వచ్చింది. అందులో నా గొప్పేం లేదు,'' అంటూ పొగడ్తల్ని తిరస్కరిస్తున్నాడు. ఈ చిత్రంలో రన్ బీర్ ముగ్గురు ముద్దు గుమ్మలతో సరసాలడతాడు. వీరు దీపికా పదుకొనే, బిపాసా బసు, మినిస్సా లాంబా. ఈ చిత్రంతో అతను తండ్రిలాగే లవర్ బాయ్ ఇమేజ్ సంపాదిస్తాడంటున్నాడు చిత్ర దర్శకుడు.

చంపకమాల. ఆ ప్రేమలో ముక్కుతిమ్మన నాసికను గూర్చి కావ్యం రాసినట్లు మా వాడు ఎన్నో చంపకమాల వృత్తాలను రాశాడు. నేను వాడిని ఉడికించిడానికి 'మీ నజభజజజర' అన్నప్పుడల్లా వాడికి కోపం వచ్చేది.

నేను ఇప్పుడు ఆ ప్రస్తావన తీసుకువచ్చేసరికి వాడికి కోపం రాలేదు. మనిషి ఉదాసీనుడయి పోయాడు. అతనామెను గాఢంగా ప్రేమించాడు. అలా కొనసాగితే ఎలా వుండునో. ఎప్పటికయినా ధైర్యమొచ్చి తన ప్రేమను వ్యక్తపరచగలిగే వాడేమో! కానీ, అలా జరగలేదు. ఓ రోజు కుటుంబం అంతా ఎక్కడికో ప్రయాణమై వెళ్లిపోయింది. మర్నాటి సాయంత్రానికల్లా చిన్న తిరుపతిలో ఆమె వివాహమై పసుపుబట్టలతో ఇంటి కొచ్చినప్పుడు నిర్ఘాంతపడడం శివరాం వంతయింది. ఆ రోజుల్లో పిచ్చిపట్టినట్లు భగ్నప్రేమికుడిలా తిరిగాడు. ఆ యేడు చదువు కూడా మానేసి పరీక్ష రాయలేదు. అప్పుడు వాడిని తిట్టానో లేదో నాకు గుర్తు లేదు. కానీ, ఇన్నేళ్ల తర్వాత కూడా వాడలా ఉదాసీనమవడం చూసి నాకు చిర్రెత్తు కొచ్చింది. "ధైర్యం లేని వెధవ్వి ఇప్పుడు విచారించి ప్రయోజ నమేం! ధైర్యం లేని వాళ్లు ప్రేమించకూడదురా" అన్నాను.

"సర్లే, నీ కథ చెప్పు.." అన్నాడు వాడు.

"నా కథ కాదు. ఓ హెన్రీ కథ. ప్రేమలో ఏం మహత్తు వుందో, అప్పటి నుంచి అతని ప్రవర్తన మారిపోయింది. ఓ చెప్పుల దుకాణం తెరుస్తాడు. నిజాయితీగా బతుకు ప్రారంభిస్తాడు. బ్యాంకు యజమానితో సన్నిహిత సంబంధాలు పెంచుకుంటాడు. అతని రెండో కూతురే జిమ్మీ ప్రేయసీ. వాళ్ల వివాహం కొద్ది రోజుల్లో జరుగుతుందనగా అతను 'దొంగ' అని ముద్ర పడే సంఘటన జరుగుతుంది. బ్యాంకు యజమాని తన కూతుళ్లు, మనుమరాళ్లూ, జిమ్మీతో బ్యాంకుకు వస్తాడు. బ్యాంకు సేఫ్ భద్రత కోసం కొత్తగా ఏర్పాటు చేసిన మెకానిజం చూపడానికి వాళ్లను తీసుకొచ్చాడు. సేఫ్ తలుపు ఒకసారి మూసుకుంటే, తాళం చెవుల్లేకుండా దాన్ని తెరవడం సామాన్యుల వల్లకాదు. బ్యాంకు యజమాని చిన్న మనుమరాలు బ్యాంకు సేఫ్‌లో వుండిపోయింది. తాళం చెవులు ఆ పిల్ల దగ్గరే వుండిపోయాయి. ఆకతాయి పెద్ద పిల్ల సేఫ్ తలుపు వేయగానే అది మూసుకుపోతుంది. లోపలున్న పిల్లను రక్షించాలంటే ఆ సేఫ్ తయారు చేసిన కంపెనీ నిపుణులను పిలిపించాలి. వాళ్లు వచ్చే లోపల ఊపిరి ఆడక లోపల వున్న పిల్ల చనిపోవచ్చు. అప్పుడిక జిమ్మీకి గత్యంతరం లేకపోయింది. ఇలాంటి 'సేఫ్‌'లేవీ జిమ్మీకి లెక్కలేదు. అప్పటికే ఓ పోలీస్ డిటెక్టివ్ అతన్ని అనుసరిస్తు అతను చేసే ప్రతి పనినీ గమనిస్తున్నట్లు జిమ్మీకి తెలుసు. అతను దొంగే అయినా, హృదయం లేని మనిషి కాదు. తన ప్రేమనూ, భవిష్యత్తును పణంగా పెట్టి ఆ పిల్లను రక్షిస్తాడు జిమ్మీ. అలాంటి సేఫ్‌లను తెరిచేందుకు ప్రత్యేకమైన టూల్‌బాక్స్ అతను స్వయంగా తయారు చేసుకున్నాడు. పిల్లను రక్షించాక పోలీసు ఆఫీసరు ముందు లొంగిపోతాడు జిమ్మీ. జీవితాన్ని మంచిగా మలచుకున్న అతన్నిప్పుడు జైలుకు పంపడం అతన్ని మరింత కరడు కట్టిన నేరస్థుడిగా మల్చటమేనని ఆ పోలీసు అధికారికి తెలుసు. "నువ్వెవరో నాకు తెలియదు పో, పో" అని అక్కడి నుంచి వెళ్లిపోతాడు.

"ఈ సంఘటన ఏదో తెలుగు సినిమాలో 'మంచి మనిషి' సినిమాలో చూసిన గుర్తు" అన్నాడు శివరాం.

"అవును. అందులో జిమ్మీ పాత్రను ఎన్టీఆర్ ధరించాడు. నాకూ గుర్తే. ఆ సినిమా వాళ్లు ఓ హెన్రీ కథను కాపీ కొట్టారు. చట్టం అలా మానవతా ముఖం సంతరించుకోవాలి..."

"అదుగో మళ్లీ...? నీ రూపకమేం బాగా లేదు."

"నేరస్థులు, అన్యాయవాదులతో నిత్యం వ్యవహరించే నీకు భాషలో అందం ఏం తెలుస్తుందిలే" అన్నాను.

"ఆ మధ్య ఓసారి మన హనుమంతరావు మాష్టారు కనిపించారు హైదరాబాదులో...."

"ఎవరూ, మన జువాలజీ లెక్చరరా?"

"అవును, ఆయన ఆ రోజుల్లో లాగానే సన్నగా ఉన్నారు. ముప్పైయి ఐదేళ్లయిందా? అప్పుడే నెత్తిన జుట్టు పల్చగా వుండేది. మొత్తం బట్టతలే అయింది. గడ్డపు నెరుపు తప్ప ఆయనలో పెద్ద మార్పే లేదు. ఆయన నన్ను గుర్తుపట్టలేదు. పరిచయం చేసుకున్నాను. ఆయనెంతో సంతోషించారు."

నాకూ హనుమంతరావు మాష్టారు గుర్తుకు వచ్చారు. ఆయన విద్యార్థులతో సన్నిహితంగా, స్నేహంగా వుండేవారు. ఓసారి జువాలజీ లాబ్‌లో కూర్చుని వుండగా– ఆ రోజెందుకో ఎక్కువ మంది విద్యార్థులు లేరు. నేను, శివరాం, అనిల్ కుమార్, శేషసాయి కాబోలు ఆయన చుట్టూ కూర్చుని వుంటే ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయి. రసాయనికంగా పాము విషంలో వుంది ప్రొటీన్లే. ఆ ప్రొటీన్లు మనిషిని చంపుతాయి. శరీరానికి బలమిచ్చేది కూడా ప్రొటీన్లే. గమ్మత్తుగా వుంది కదూ..." అన్నారాయన. ఆ రోజులు..

'ఆకాశమే మేడ అందులో నా విడిది
ఆడంగ పాడంగ అందరూ రండి!
పక్షులే నేస్తాలు...మబ్బులే చుట్టాలు
బతుకు బతుకంతాను పండగే పండగే'

అని చింతా దీక్షితులు భావనాత్మకంగా పలికిన రోజుల్లాంటివవి.

ఆ రోజుల్లో ఉపాధ్యాయుల్లో పిల్లలకేదో చెప్పాలన్న తపన వుండేది. ఇవాళ పరిస్థితి? నేనెప్పుడూ స్టాఫ్ రూంలోకి వెళ్లినా టీచర్లు పేస్కేళ్లు, ఎరియర్ల గురించి మాట్లాడుకోవడమే గానీ, తరువాత తాము తీసుకోబోయే క్లాసులో చెప్పబోయే



# నేనేదో అమితాబ్ బచ్చన్ అన్నట్టు మాట్లాడుతున్నారు!

—అంటూ విసుక్కుంటోంది బిపాసా బసు. విషయమేమంటే ఆమె 'బచ్‌నా యే హసీనో' చిత్రంలో యువనటుడు రన్ బీర్ కపూర్ సరసన నటిస్తోంది. ఈ చిత్రంలో ఆమె తప్ప అందరూ యువనటులే. రన్ బీర్ కపూర్, మరో హీరోయిన్ దీపికా పదుకొనేలకు ఇది రెండో సినిమా మాత్రమే. ఇక మినిస్హా లాంబా, కరన్ కపూర్‌లు కూడా కొత్త వాళ్లే. దాంతో సినిమా ప్రచారంలో అందరూ బిపాసానే సీనియర్ మోస్ట్ నటిగా పేర్కొనడం మొదలుపెట్టారు. ఇది ఆమెకు నచ్చటం లేదు. "అందరూ అలా అంటుంటే నేనేదో అమితాబ్ బచ్చన్ అంత సీనియర్ అనిపిస్తోంది. నా సహనటులేమీ చంటి పిల్లలు కాదు. వారికీ నటించడం తెలుసు. ఇక్కడ అనుభవం లేని వారెవరూ లేరు. అందరూ సీనియర్లే." అంటూ ఇటీవల ఓ విలేకర్ల సమావేశంలో తన అక్కసు వెళ్ళగక్కింది. ఆమె ఈ చిత్రంలో రాధిక అనే డాన్సర్ పాత్ర పోషిస్తోంది. రాధిక సినిమాల్లో హీరోయిన్ అవ్వాలన్న ఆశయంతో రాంచీ నుంచి ముంబయి పారిపోయి వచ్చేస్తుంది. కాని చివరికి ఒక డాన్స్ బృందంలో సైడ్ డాన్సర్‌గా మిగులుతుంది.

పాఠాన్ని పునశ్చరణ చేసుకోవడం గానీ లేదా. విద్యాపరమైన చర్చ జరగడం గానీ నేను చూడ లేదు. ఆనాటి ఉపాధ్యాయులు గుర్తుకొచ్చి మా మనసులు ఆర్ద్రమయ్యాయి. గమ్మత్తు నిక్‌నేమ్‌లతో పిలిచేవాళ్లం. మా బాటనీ లెక్చరర్‌ని జిజిఫస్ జుజూబా అనేవాళ్లం. ఆయన ఆ మొక్క పేరు పలకడం గమ్మత్తుగా వుండేది. మా కెమిస్ట్రీ హెడ్‌ను ఎజిఎన్‌ఒత్రీ అని పిల్చేవాళ్లం. ఆయన హెడ్‌గా వున్న కాలంలో సిల్వర్‌నైట్రేట్ దొంగతనం జరిగి, ఆయనపై విచారణ జరిగింది.

''ఆయన రమణమూర్తి-ఉన్నారో లేదో! షేక్స్ పియర్ డ్రామా ఎంత చక్కగా చెప్పేవారో! ఆయన జూలియస్ సీజర్ నాటకం చెప్పేటప్పుడు సీజరు, ఆంటోనీతో అన్న మాటలు, దానికి గురువుగారి వ్యాఖ్యానం ఇప్పటికీ గుర్తే. 'లావాటి మనుషులూ, మృదు ప్రవర్తన కలిగిన వాళ్లూ, రాత్రుళ్లు చక్కగా నిద్రపోయేవాళ్లు నా పక్కనుంటే బావుంటుంది. అదుగో అక్కడున్న కేషియస్ చూడు, బక్కమనిషి, ఆకలి చూపులు, అతడెప్పుడూ అదేపనిగా ఆలోచిస్తుంటాడు. అలాంటి వాళ్లు ప్రమాద కారులు' అంటాడు జూలియస్ సీజరు. షేక్స్పి యర్ బతుకును చూసి రాసిన మాటలు అవి... ఇవాళ అలాంటి పాత్రే ఒకటి నా ముందుకు వచ్చింది'' అన్నాడు శివరాం, ఏదో ఆలోచిస్తూ.

''అంటే...?''

''కోర్టులో ఎనిమిది నెలల క్రితం జ్యూడీషియల్ రిమాండుకు పంపాను ఆ కుర్రవాడిని. ఆ యువకుడి పేరు మధు. పెళ్లయిన నెల రోజుల్లోపలే భార్యను హతేమార్చడానికి ప్రయత్నించాడు. భార్యభర్తం మధ్య గిల్లికజ్జా పెద్దదై అతను పిచ్చి ఆవేశంతో ఆమె పొట్టలో పొడిచాడు. ఆమె ఆసుపత్రి పాలయింది. పోలీసు స్టేషన్‌లో ఐపిసి 307, 498ఏ సెక్షన్‌ల కింద కేసు నమోదయింది. ఆమె గాయాల నుంచి కోలుకోవడానికి చాలా రోజులే పట్టింది. పోలీసులు అతన్ని, అతని తండ్రిని అరెస్ట్ చేశారు. హత్యాప్రయత్నం, వరకట్న వేధింపుల కింద కేసు నమోదయింది. పాపం ముక్కు పచ్చలారని పిల్లను చంపే ప్రయత్నించిన ఆ కుటుంబమంటే నాకు ఎంతో అసహ్యమేసింది. ముఖ్యంగా ఆ పిల్లవాడి తండ్రి. అతడట్లాగే-షేక్స్‌పియర్ వర్ణించిన కేషియస్ లాగా వుంటాడు. ఆకలి చూపులు, ఆవులిస్తే పేగుల్లెక్క పెట్టగలిగే తెలివి, అతని ముఖంలో ఎప్పుడో గాని చిరునవ్వు మెరవదు. ఆ నవ్వు కూడా తన్ను తాను చూసి వెక్కిరించుకున్నట్లుగా, ప్రతి దానికీ నవ్వే తన బుద్ధిని నిరసించుకున్నట్లుగా వుంటుంది. అచ్చంగా షేక్స్‌పియర్ చెప్పినట్టే''

''మీది ఫాస్ట్‌ట్రాక్ కోర్టు కదా! ఇంకా తెమల్లా ఆ కేసు...''

''కేసు ముందుకు కదల్లేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్జర్న్‌మెంట్లు అడుగుతుంటారు. నేనన్నీ నీకు చెప్పకూడదు. సంఘటన జరిగిన మూడునెల్లకు కాషియస్‌కు బెయిలు లభించింది. సంఘటన జరిగినప్పుడు తల్లి కూతురు కాన్పుకని పొరుగూరు ఆస్పత్రిలో వుండిపోయింది. లేకపోతే ఆ పిల్లవాడి తల్లిని కూడా రిమాండుకు పంపాల్సి వచ్చేది. పైగా బాధితురాలు కూడా అత్త మీద మామ మీద పెద్దగా ఫిర్యాదు చేయలేదు.'' కాసేపాగి చెప్పాడు శివరాం. అందుకే ఆ కాషియస్‌ను వదిలేయాల్సి వచ్చింది. ఇవాల్టితో కేసు నిర్ధారణ అయింది. ఆ యువకుడు దోషి అనే నిర్ధారించారు. రేపు శిక్షాకాలాన్ని ప్రకటించేస్తే ఆ కేసు ఓ కొలిక్కి వచ్చినట్లవుతుంది. చెప్పొచ్చేదేమిటంటే...

నేను శివరాంని మాట్లాడనివ్వలేదు. ''సాహిత్యంలో దర్శనమిచ్చే పాత్రలకు రిప్లికాలు కాదు మనుషులు. ప్రతి వ్యక్తీ భిన్నుడే. ఆ పరిస్థితులు, వాతావరణం అన్నీ తెలునసుకొని, ఆ తెలియడంలో మన మానవ అవగాహన ఎంతపాటిది-న్యాయం చెయ్యాలి. ఈ ప్రపంచంలో న్యాయమే కానీ, ధర్మం లేదు, అన్నాను నేను.

''రెండూ ఒకటేలే'' అన్నాడు శివరాం.

'కాదు ధర్మం ఎండలా మాడ్చేస్తుంది. వర్షంలా దయ చూపుతుంది. అందరి పట్లా ఒకే విధంగా వుంటుంది. న్యాయం దేశ కాల పరిస్థితులను బట్టి మారుతూ వుంటుంది. నువ్వు న్యాయం చెయ్యగలవేమో కానీ, ధర్మాన్నాచరింప చేయలేవు. అది కష్టం'' అన్నాను.

మర్నాడు ఉదయం నేను లేచేటప్పటికే శివరాం స్టెనోకు డిక్టేషన్ ఇస్తున్నాడు. ఏదో జడ్జిమెంటు కాబోలు. నేను లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానం చేసి వచ్చేటప్పటికి బ్రేక్‌ఫాస్ట్ అరేంజ్ చేశాడు మా ఇద్దరికి పనివాడు. టిఫెన్ తిన్నాక కోర్టుకు వెళుతూ, ''పన్నెండింటికి కుర్రాడు భోజనం పట్టుకొస్తాడు. భోంచేసి కునుకుతీ. మీ టీచర్లు క్లాసుల్లో చేసే పని అదేగా'' అన్నాడు వాడు.


''చంపుతా వెధవా! మేం కునికితే భవిష్యత్త రాలు ముందుకు సాగవు. నువ్వు కునక్కుండా చూసుకో. న్యాయం, ధర్మం కునుకుతాయి''

''సర్లే, తోచకపోతే టీవీ పెట్టుకో. అప్పటికీ తోచకపోతే కోర్టుకురా. అక్కడ నీకు డిఫరెంట్ కారక్టర్లు కనిపిస్తాయి. తోచక పోవడమనే ప్రశ్నే వుండదు'' అని చెప్పి శివరాం వెళ్లిపోయాడు.

పన్నెండింటికి కారియర్ భోజనం చేసి, కాస్తంత సేపు కునుకు తీశాను. టీవీ సీరియల్స్ చూసే అలవాటు ఎలానూ లేదు. బట్టలేసుకొని కోర్టుకు వెళ్లేటప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయింది.

భార్యను హతమార్చడానికి ప్రయత్నించిన ఆ యువకుడి కేసు అప్పుడే ప్రారంభమయింది. అప్పుడే ముద్దాయిని బోనులో ప్రవేశపెట్టారు పోలీసులు. పిల్లవాడి వెంటే ఇద్దరు భార్యాభర్తలు. బహుశా పిల్లవాడి తల్లిదండ్రులనుకుంటాను. కోర్టులోకొచ్చాక ఇంక ఆ యువకుడితో మాట్లాడ అనుమతించలేదు పోలీసులు. ఆ దంపతులు విజటర్స్ బెంచి మీద నా పక్కనే కూర్చుంటుంటే నేను ఆమె వంక చూసి నిర్ఘాంతపోయాను. అయితే, అంత ఆశ్చర్యంలోనూ నేను న్యాయపీఠం ఆధిష్టించి వున్న నా మిత్రుడు శివరాం వంక చూడడం మాత్రం మరిచిపోలేదు. వాడూ ఆమెను చూశాడు. మనిషి ఖంగుతిన్నట్లయిపోయాడు. క్షణంలో ప్రపంచం మరిచిపోయినట్లుయిపోయి వుండాలి అతడికి. అయితే, బాధ్యాతాయుతమైన స్థానమధిష్టించి వున్న వ్యక్తి క్షణంలో తెప్పరిల్లాడు. నిబ్బరంగా కూర్చున్నాడు.

ఆమె...ఆమె చంపాకలీ. నా మిత్రుడు 'చంపకమాల'. ఎలాంటి మనిషి ఎలా అయిపోయింది. సైరంధ్రిగా సుధేష్ణ కొలువులో ప్రవేశించే ద్రౌపదిని తిక్కన వర్ణించిన తీరు గుర్తుకు వచ్చింది నాకు. ఆయన భావన నా మాటల్లో చెప్తే, ''ఆమె కారు మబ్బు కమ్ముకున్న నెలవంకలా, తెలిమంచు జడిలో మరుగు పడిన తామర విరిలా, ధూమంలో మెరగులు నలిగి మాసిన దీపకళికలా, సెంధూళిలో మరుగుపడిన పూల



## దియా పాపులారిటీ

బ్రాడ్ పిట్, అంజెలీనా జోలీలాంటి హాలీవుడ్ తారల పిల్లలకే కాదు, ఈ మధ్య మన నటుల పిల్లలకు కూడా బాగానే పాపులారిటీ లభిస్తోంది. దీనికి తమిళ తారలు సూర్య, జ్యోతికల కూతురే ఉదాహరణ. వారు ఇటీవల తమ కూతురు దియా తొలి పుట్టిన రోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు పాత్రికేయులు ఊహించని సంఖ్యలో హాజరై అందర్నీ ఆశ్చర్యపరచారట! దీనికి తోడు పాప కూడా తన ముందు ఎన్ని కెమెరాలు క్లిక్ మంటున్నా, ఎంత మాత్రం తొణకకుండా చిరునవ్వులు చిందిస్తూనే ఉందట! ఈ ఫోటో చూస్తుంటేనే తెలుస్తోంది కదా. సూర్య టీ-షర్టుపై 'మా నాన్నకు నేను అదృష్టాన్ని... నన్ను పెంచుకుంటున్నందుకు థాంక్స్ నాన్నా' అన్న వాక్యాలు, చిరునవ్వులు చిందిస్తున్న దియా ఫోటోలు ముద్రించి ఉన్నాయి. జ్యోతిక కూడా తమ కూతురుకి లభిస్తున్న ఈ ఆదరణ చూసి పొంగిపోయింది. 2006 సెప్టెంబరులో పెళ్ళి చేసుకున్న సూర్య, జ్యోతికలకు దియా తొలిసంతానం.

తీగలా కనిపించింది. ఆమె నన్ను గుర్తు పట్టినట్లు లేదు. శివరాంని గుర్తుపట్టిందా? నీలి ఛాయలు అలుముకున్న ముఖమది. కొడుకు భవిష్యత్తు ఆ కరకు న్యాయాధిపతి హస్తగతమై వుంది. ఆ వెనువెంటనే నేను ఆమె పక్కన కూర్చున్న ఆమె భర్త వంక -మా శివరాం పరిభాషలో 'కాషియస్' వంక చూశాను. సన్నటి మనిషి అతను. వయసుతో వడలిన ముఖం, పేదరికం అతన్ని తన పరిష్వం గంలోకి తీసుకున్న ఛాయలు ప్రస్ఫుటమవుతూనే వున్నాయి. అందువల్లే బహుశా ఆయనకి మూడు నెలల దాకా బెయిలు లభించి వుండకపోవచ్చు. అతని కొడుకు కూడా ఎనిమిది నెలల దాకా జుడీషియల్ కస్టడీలో మగ్గిపోవడానికి కారణం. అతని ఆర్థిక పరిస్థితి, తన వాళ్ల అండ లేకపోవడమే కారణమై వుండవచ్చు. శివరాం అభివర్ణించినట్లు అతని చూపులో నాకె లాంటి ఆకలి స్ఫురించలేదు. అది బతుకు శిశిరపు హేల. అతనున్న పరిస్థితిలో నవ్వు వచ్చే అవకాశమే లేదు. తన బతుకునే నిరసించుకునే స్థితిలో వున్నాడతను.

కోర్టు డఫేదారు సూచనతో న్యాయస్థానం నిశ్శబ్దమైంది. న్యాయాధిపతి తన జడ్జిమెంటులో 'ఆపరేటివ్ పార్ట్' చదివి విన్పించబోతున్నాడు. నాకప్పుడు శివరాం ముఖం చూసేసరికి ఏమాత్రం తనకు ఇష్టంలేని పనిని విధిలేక చేయాల్సిన వ్యక్తిలా కనిపించాడు. అప్పుడో సంఘటన జరిగింది.

బాధితురాలు- ఆ యువకుడి భార్య కోర్టులోకి వచ్చింది. ఆమె వెంట లాయరు వకాలత్‌నామా సమర్పిస్తూ, ఆమె కోర్టు వారికేదో విన్నవించుకుం టుందనీ, అందుకు న్యాయాధిపతి దయతో అను మతించాల్సిందనీ కోరాడు. అప్పటిదాకా టెన్స్‌గా వున్న శివరాం ముఖం కొద్దిగా సేద తీరినట్లయింది. ఆ పిల్లకు 19-20 ఏళ్ల వయస్సుంటుందేమో, పేరు సుజాత. ఆమె ముఖంలో గాబరా స్పష్టంగా కనిపిస్తోంది. తన భర్తకు శిక్ష పడితే, ఎంత కాలం శిక్ష పడుతుందో తెలీదు. 307 సెక్షను హత్యా ప్రయత్నం కింద పదేళ్ల వరకూ శిక్ష పడవచ్చునని ఆమె లాయరు ఆమెకు చెప్పే వుంటాడు. ఆపైన న్యాయమూర్తి ఇలాంటి కేసుల్లో నిర్దయగా వుంటా డనీ చెప్పి వుండవచ్చు. భర్తకు పదేళ్ల శిక్ష పడితే తన బతుకేం కావాలి? తనకు పెళ్లయినట్లా? కానట్లా? ఈ భావాలన్నీ ఆమె ముఖంలో ద్యోతకమవుతూనే వున్నాయి.

''ఊ....చెప్పమ్మా! నువ్వేం చెప్పదలుచు కున్నావో'' అన్నాడు శివరాం.

''నేను...నేను...'' గాబరా పడిపోయింది ఆ పిల్ల. చుట్టూ జనం. అంత మందిలో మాట్లాడి ఎరగని అనుభవం ఆమెను భయకంపితురాలిని చేసింది.

''భయపడాల్సిందేం లేదు తల్లీ! నీ మనసులో మాట నువ్వు చెప్పుకోకపోతే ఎలా తెలుస్తుంది?'' శివరాం గొంతు వాత్సల్యభరితంగా వుంది. ఉద్వేగరహితంగా మాట్లాడ ప్రయత్నించి విఫల మయినట్లున్నాడు.

## భయపడేది లేదు!

తీవ్రవాద సంస్థ 'ఇండియన్ ముజాహిదీన్' నుండి వచ్చిన బెదిరింపులకు తానేమీ భయపడటం లేదని బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ స్పష్టం చేశాడు. ఇటీవలి అహ్మదాబాద్ బాంబు పేలుళ్ళకు ఈ తీవ్రవాద



సంస్థనే సూత్రధారిగా చెప్తున్నారు. ఈ గ్రూపు భారత దేశంలోని ముస్లిం నటులందరినీ నటించడం మానేయాలని లేకుంటే చంపేస్తామనీ బెదిరించింది. అమీర్ ఖాన్‌తో పాటు, షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్ వంటి ప్రముఖ నటీనటులందరికీ ఇలా బెదిరింపు సందేశాలు వెళ్ళాయి. తనపై వచ్చిన బెదిరింపుల గురించి మాట్లాడుతూ, ''అమాయకులైన జనం ప్రాణాల్ని తీయడానికి వాళ్ళింతగా పట్టుబట్టడం నిజంగా విచారకరం. కాని మనం ఈ బెదిరింపులకు, పేలుళ్ళకు భయపడకూడదు. వీళ్ళను అదుపు చేయడం మనకు, మన ప్రభుత్వానికీ కష్టమైన పనే. నేనొప్పుకుంటాను. కాని మనం భయపడే కొద్దీ వీళ్ళు మరింత భయపెడతారు. వీళ్ళ బెదిరింపులకు ప్రతిస్పందించడం కూడా అనవసరమే నా దృష్టిలో'' అంటూ ఘాటుగా స్పందించాడు అమీర్.

మెల్ల మెల్లగా ఆ పిల్ల చెప్పసాగింది. వెనక మాట ముందూ ముందు మాట వెనకా చెప్పింది. తన మనసులోని భావాలను పూర్తిగా తగిన భాషలో చెప్పలేకపోయింది. అయితే భావవ్యక్తీకరణకు మాటలే శరణ్యం కాదు కనుక కోర్టులో వున్నవా రందరికీ ఆమె గుండెలోని బాధ అర్థమైంది. ఆమె చెప్పిన మాటల్నే కాస్తంత పాండిత్యం రంగరిస్తే ఎలా వుంటుందో నా మాటల్లో చెప్తాను. ఎందకంటే ఆ పిల్ల కోర్టులో వాంగ్మూలమిచ్చి చాలా ఏళ్లు గడిచిపోయాయి. ఆమె చెప్పిన మాటల సారాంశం తప్ప అచ్చంగా ఏం చెప్పిందో గుర్తులేదు.

''మా పెళ్లి 1998 డిసెంబరు 11న జరిగింది. ఆయన బికాం చదివారు. ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. రెండు వేలు జీతమొస్తుంది. మా నాయన కూడా కలిగిన వాడు కాదు. గంతకు తగ్గ బొంతని ఈయనకిచ్చి నా పెళ్లి జరిపించాడు. మా మామ మెత్తటి మనిషి. ఇంత కట్నమివ్వమని కరాఖండిగా అడగలేదు. అట్లాగని ఏ తండ్రీ ఆడపిల్లను కట్నమివ్వకుండా పంపడు కదా! ఆయన ఏదో ఇచ్చాడు. ఈయన పుచ్చుకు న్నాడు. మా అత్త కూడా మంచిదే. నేను మా అత్త, మామ విషయంలో ఏ సందర్భంగానూ ఫిర్యాదు చేయదల్చుకోలేదు.

మా ఆడబిడ్డ నవీపేటలో వుంటుంది. రెండో కాన్పు. నెలలు నిండాయి. రెండో కాన్పు పుట్టింట్లో పోయకూడదని ఆచారం. అందుకే మా అత్త తన కూతురికి సాయంగా నవీపేట వెళ్లింది. మా మామ కూడా ఆరోజో, ఆ మర్నాడో వెళతారు. నాది కొత్త కాపురం. నా భర్త చాలా మంచివాడు. నేనంటే ఎంతో ప్రేమ. నాకప్పటికింకా తెలియదు. పుట్టింటి మమకారం పోలేదు. అత్తా-మామ ఇంట్లో వుంటే నేను పుట్టింటికి పోవాలంటే అభ్యంతరం చెప్తారేమోనన్న భయం నాకుంది. అందుకే వాళ్లు లేని సమయంలో ఓసారి మా అమ్మ, నాన్నలను చూసి రావాలనిపించింది.

ఆ రోజు జనవరి మూడో తారీకు. నేను మా ఆయనకు చెప్పాను. మా పుట్టింటికి వెళ్లి ఓ వారం రోజుల్లో తిరిగి వస్తానని, ఆయన గట్టిగా వీల్లేద న్నారు. ఆయన నా మీద అధికారం చెలాయించే వారు. నాకూ ఇష్టమే. చాలా మురిపెంగా కూడా వుండేది. ఆఫీసుకు వెళ్లేటప్పుడు తప్ప క్షణం కూడా నన్ను విడిచి వుండే వారు కాదు. ఒకో రోజు ఆఫీసు కూడా సెలవు పెట్టి వచ్చేవాడు. 'పెళ్లాం ఎక్కడకి పోతుందిరా? సెలవులు అనవసరంగా వృథా చేసు కోకు' అని కూడా మా అత్తగారు అనేది. ఆయన నేను పుట్టింటికి వెళ్లడానికి నిరాకరించగానే నాకు కోపం వచ్చింది. నేను వెళ్లాల్సిందేనని పట్టుపట్టాను. 'ఏం వుందే? ఆ బోడి కొంపలో? అంత పిసుక్కు చస్తున్నావు! ఇంటికి అల్లుడొస్తే వేసేందుకు ఓ మంచి కుర్చీ కూడా లేదు' అన్నారు.

నాకు మండిపోయింది. 'ఉండిందేదో వుండింది. అన్నీ చూసే చేసుకున్నావుగా! నీ రెండు వేల జీతం-అకౌంటెంట్ నౌకరికి మాది పెద్ద సంబంధమే'అన్నాను.

దాంతో మాటా మాటా పెరిగింది. 'చంపేస్తాను. పిచ్చి వాగుడు వాగావంటే. ఆడదంటే మగాడి చెప్పు కింద పడి వుండాలి' అన్నారు. నేనూ అంతో ఇంతో చదువుకున్నాను. చెప్పు కింద పడి వుండాలనేట ప్పటికి నాకూ ఒంటికి కారం రాసుకున్నట్టయింది. నేను పురుషాహంకారాన్ని దుయ్యబట్టాను. అనాదిగా స్త్రీ ఎలా అణచివేతకు గురవుతుందో కసిగా వివరించాను. 'ఇంక మీ పురుషాహంకారం స్త్రీలు భరించే రోజులు పోయాయి' అని హెచ్చరించాను.

'ఏందే మాటలు మీరుతున్నావు? ఈ కత్తితో ఒక్క

పోటు పొడిస్తే క్షణంలో చచ్చి ఊరుకుంటావు' అన్నారాయన. అప్పుడు ఆయన వంట చేయడంలో నాకు సాయం అన్నట్లుగా కూరలు తరుగుతున్నారు. ఆ కూరలు తరిగే కత్తిని చూపి బెదిరించారు.

'చంపుతావా? చంపు. అంత మొగతనముంటే!! నీ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ భయపడేవాళ్లెవ్వరూ లేరు' అన్నాను. తరగుతున్న దోసకాయ పక్కన పడేసి, 'ఇంకొక్క మాట పెగిలావా ఈ కత్తి నీ గుండెల్లో దింపుతాను' అన్నారు ఆయన.

ఆయన కళ్లు కెంపులయ్యాయి. అంత ఆవేశం నేనెప్పుడూ చూడలేదు. ఓ క్షణం భయపడిపోయాను. అయినా బింకంగా, 'ఏదీ, చంపు చూద్దాం. నన్ను చంపి నువ్వు బతికి బట్టకడ్తానుకోకు. నిన్ను ఉరితీస్తారు' అన్నాను.

'అంతే పిచ్చి కోపంతో, నా జుట్టు పట్టి లాగి చేతిలో ఉన్న కత్తితో నా డొక్కల్లో పొడిచారు. నేను చెయ్యి అడ్డం పెట్టాను. చేతిని ఒరుసుకుంటూ కత్తి డొక్కలో దిగింది. నేను పెద్దగా అరిచాను–'ఈ దొంగచచ్చినోడు నా ప్రాణాలు తీస్తున్నాడనీ'

చుట్టు పక్కల వాళ్లు నా అరుపులు విని బయటకొచ్చారు. రక్తం చూసే సరికి నా మొగుడికి ఆవేశం దిగిపోయింది. భయమేసింది. నేను చనిపోయాననే ఆయన అనుకున్నాడు. పారిపోయాడు. నేను చనిపోతున్నాను. కనుక నాకు చేయాల్సిందేమీ లేదని అనుకుని వుండవచ్చు. ఎవరికైనా ముందు తన్ను రక్షించుకోవడమే కర్తవ్యం! వెంటనే పొరుగువాళ్లు పోలీసులకు కబురు పెట్టారు. అప్పుడే ఇంటిలోకొచ్చిన మామ నన్ను ఆ పరిస్థితిలో చూసి గోల పెట్టాడు. పోలీసులు నన్ను ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాణ భయంతో వున్న నేను, మా వాళ్లు చెప్పమన్నట్లు మామకు కూడా ఇందులో భాగముందని చెప్పాను. పాపం, ఈ విషయంలో ఆయనకేం సంబంధం లేదు. పోలీసులు మా మామను అరెస్టు చేశారు. పారిపోయిన మా ఆయన్ని గాలించి పట్టుకొన్నారు.

నేను న్యాయమూర్తులకు విన్నవించుకునేది ఒక్కటే. మా అత్తమామలు గానీ, నా భర్త గానీ వరకట్న దాహంతో నన్ను వేధించలేదు. నా భర్తకూ నన్ను చంపాలన్న ఆలోచన లేదు. నేనంటే ఆయనకు అపరిమితమైన ప్రేమ. నా విరహాన్ని భరించలేక క్షణికావేశంలో ఆయన చేసిన పని ఇది. ఇప్పుడాయన్ను మీరు మీ శిక్షాస్మృతిననుసరించి జైలుకు పంపితే అది నా కాపురాన్ని బాగుచెయ్యడమవదు. నాశనం చేసినట్లవుతుంది. అప్పుడు ఆయన మీద కోపంతో ఆయన నన్ను చంప ప్రయత్నించాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన మాట నిజమే. అది ప్రాణభయంతో చేసిన ఆరోపణ. ఆ ఆరోపణను మీరు అనుమతిస్తే ఉపసంహరించుకుంటాను. మమ్మల్ని మళ్లీ కలిసి బతకనివ్వండి అని మిమ్మల్ని వేడుకుంటూ చేతులెత్తి మొక్కుతున్నాను'' అన్నది ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూ.

అప్పుడు జడ్జి, ''నువ్వేం చెప్తావయ్యా నీ భార్య మాటలకు.'' అనడిగాడు నిందితుడిని.

''మీ దయ! నా భార్య మీద ప్రేమ లేక కాదు. అది ఆవేశంలో చేసినదే. మీరు కరుణ చూపితే, నా భార్యతో కలిసిమెలిసి వుంటాను. ఆమెకు ఎలాంటి హానీ తలపెట్టబోనని దేవుడులాంటి మీ ఎదుట ప్రమాణం చేస్తున్నాను'' అన్నాడతను జడ్జికి నమస్కరిస్తూ.

బాధితురాలు సమర్పించిన అఫిడవిట్‌ను, కోర్టు వారి ముందున్న నివేదననూ, నిందితుడి ప్రమాణ పూర్వక వాగ్దానాన్ని పరిగణనలోకి తీసుకుంటూ, నిందితుడి శిక్ష కాలాన్ని తగ్గించడం జరిగింది. చట్టం మనిషి ప్రవర్తనలో పరివర్తనను ఆశించేదే కానీ శిక్షించడమే దాని ధ్యేయం కాదు. ఈ కేసులో మరింత కాలం నిందితుడిని శిక్షించడం బాధితురాలిని మరింత బాధించడమే అవుతుంది. కానీ ఆమెకు న్యాయం చేయడమవదు. కనుక, నిందితుడు ఇప్పటి దాకా జ్యూడీషియల్ కస్టడీలో గడిపిన ఎనిమిది నెలల కాలాన్ని శిక్షాకాలంగా పరిగణిస్తూ ఇంక అతను శిక్ష అనుభవించాల్సిన పని లేదని నిర్ణయిస్తూ అతన్ని వదిలివేయడం జరుగుతుంది.''

అప్పటికే అయిదు గంటలైంది. కోర్టు ముగిసే సమయం. న్యాయమూర్తి న్యాయపీఠం నుంచి లేచినిలబడ్డారు. అందరి కంటే ముందు లేచి నిలబడింది చంపకమాల. న్యాయాధిపతికి చేతులు జోడించి నమస్కరించింది. ఒక్కసారి న్యాయమూర్తి ఆమె వంక చూసారు. గిరుక్కున తిరిగి తన ఛాంబర్‌లోకి వెళ్లిపోయాడు. ఫాస్ట్‌ట్రాక్ సెషన్స్ కోర్టు బర్ఖాస్తయింది. వాళ్ల చూపులు నేను గమనించాను. ఎవరు ఎవరికీ చెప్పుకోలేని మాటలు, చెప్పాల్సిన అవసరం లేని మాటలు చెప్పుకున్నట్లే వుంది.

సాయంత్రం ఆరింటికి నేనూ, శివరాం హైదరాబాదు బస్సు ఎక్కాం. వాడేం మాట్లాడలేదు. గంభీరంగా వున్నాడు. నేనూ పలకరించే సాహసం చేయలేదు. ఓ గంటయ్యాక అన్నాను. ''నేనడగాల్సిన ప్రశ్నలు కొన్ని వున్నాయి. అడిగేదా?'' అని.

''అడగొద్దు. నేను జవాబులు చెప్పను'' అన్నాడు వాడు సన్నగా, విషాదంగా నవ్వుతూ.

''నువ్వు మొదటగా రాసిన జడ్జిమెంటులో ఆ పిల్లవాడికి ఎన్నేళ్ల శిక్ష విధించావు?''

శివరాం జవాబు చెప్పలేదు.

''చంపకమాలను చూశాక నీ మనసు మారిపోయింది కదూ. ఆ పిల్లవాడిపట్ల నీకెలాగో కనికరం లేదు. చంపాకలీ భర్త నీకు 'కాషియస్' ఎందుకయ్యాడు? ఈ 'కాషియస్' భార్య చంపాకలీ అని నీకు తెలుసు. ఆ చంపాకలీ నీ చంపకమాల అయినా కాకపోయినా ఆ పేరున్న స్త్రీల మొగుళ్లం దరూ దుర్మార్గులేనని నీ నమ్మకం. వాళ్లంటే తెలియని ఈసు నీకు. నేరం చేసినట్లు సాక్ష్యం లేకపోయినా అతనికి మూడు నెలల దాకా బెయిలెందుకు లభించలేదు? ఆమె భర్త పట్ల నీది సహేతుకమైన కార్పణ్యం. సుజాత కాదు ఆ పిల్లవాడిని రక్షించింది. అది చంపకమాల. తల్లి కొడుకుని రక్షించుకుంది.'' శివరాం నా మాటలు వినిపించుకున్నట్లు కనపడలేదు. అతడెక్కడో వున్నాడు. నన్నో ప్రహేళిక వేధించింది. శివరాం న్యాయాన్ని నిలబెట్టాడా? ధర్మాన్ని నెరవేర్చాడా?

జీవితంలో ఎన్నో ప్రశ్నలు–ప్రహేళికలు. అన్నింటికీ సమాధానాలేవీ? ఓ కార్యం సిద్ధించిందంటే అందుకు కారణాలు అనేకం! ఈ కారణాల వల్లే ఈ కార్య సిద్ధించిందనగలమా? మోటివ్స్ ఆర్ మిక్స్‌డ్.

✱



## కమల్ మర్మయోగి

'దశావతారం' భారీ విజయం సాధించడంతో కమల్ హాసన్ మరో పెద్ద బడ్జెట్ చిత్రం వైపు చూపు తిప్పాడు. 'దశావతారం' చిత్రానికి దర్శకుడే వీక్ పాయింట్ అన్న విమర్శలు వినిపించటంతో ఈ సారి ఆ పాత్రను కూడా తనే నిర్వహించాలని నిశ్చయించుకున్నాడు. తరువాతి చిత్రం 'మర్మయోగి'కి తనే దర్శకత్వం వహించనున్నాడు. కమల్ హాసన్ అన్ని చిత్రాల్లాగానే ఇంకా షూటింగ్ కూడా ప్రారంభమౌకముందే ఈ చిత్ర కథాంశంపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. కొందరు దీన్ని చిన్న పిల్లల చిత్రమనీ, ఇందులో కమల్ హాసన్ టూరిస్టు గైడు పాత్ర పోషిస్తున్నాడనీ అంటున్నారు; మరికొందరు ఇది వాల్ కిల్మర్ నటించిన హాలీవుడ్ చిత్రానికి అనుసరణ అనీ, ఆ సినిమాలాగానే ఇందులో కూడా కమల్ అనేక పాత్రలు పోషిస్తాడనీ అంటున్నారు; మరికొందరు ఇప్పుడు కమల్ హాసన్ గుబురు గెడ్డాన్ని, ఈ చిత్రం స్టిల్స్‌లో అతను యుద్ధ వీరుల దుస్తులు ధరించడాన్ని రుజువులుగా చూపిస్తూ ఇది మెల్ గిబ్సన్ 'బ్రేవ్ హార్ట్' చిత్రానికి అనుసరణ అనీ చెప్తున్నారు. అసలు మనిషి కమల్ హాసన్ మాత్రం ఈ విషయమై పెదవి విప్పడం లేదు. కమల్ హాసన్ ఇదివరకూ దర్శకత్వం వహించిన 'హేరామ్'లాంటి కొన్ని చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ బాక్సాఫీసు దగ్గర పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేకపోయాయి. ఇపుడీ చిత్రం ద్వారా అయినా దర్శకుడిగా కమల్ అదృష్టం మారుతుందేమో చూడాలి. ఈ చిత్రం బహుశా రజనీ కాంత్ 'రోబోట్' చిత్రానికి పోటీగా విడుదలవ్వొచ్చు అని అంచనా వేస్తున్నారు.